ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జపాన్ యుద్ధ విమానాలు భారత్ లో మొట్టమొదటిసారిగా పర్యటించడాన్ని ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ అన్నారు.
2. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ రైతు సంఘాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తారు.
3. మెరుగైన మౌలిక సదుపాయాలు, అనుసంధానత - పెట్టుబడులను ఆకర్షిస్తాయని, ఉద్యోగాలను సృష్టిస్తాయని, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తాయని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.
4. మాతా శిశు ఆరోగ్యం, సంక్రమణ వ్యాధులపై పోరులో భారత్ పురోగతి సాధించడం పట్ల WHO డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ అభినందనలు తెలిపారు.

--------------------------------

**RAJNATH JAPAN AIRCRAFT**

జపాన్ యుద్ధ విమానాలు భారత్ లో మొట్టమొదటిసారిగా పర్యటించడాన్ని ఇరుదేశాల రక్షణ భాగస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ అన్నారు. ఇది ఇండో-పసిఫిక్‌లో శాంతి, స్థిరత్వాల పట్ల రెండు దేశాలకు పెరుగుతున్న నమ్మకాన్ని, ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. గత నెలలో న్యూఢిల్లీలో జపాన్ రక్షణ మంత్రి షింజిరో కొయిజుమితో జరిగిన చర్చల ఫలితమే ఈ పరిణామమని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. వీర్ గార్డియన్ వంటి విన్యాసాల రూపంలో పరస్పర పర్యటనల మార్పిడి ఈ సహకారాన్ని మరింత బలపరుస్తుందని రక్షణ మంత్రి పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**SHIVRAJ- SEED ACT CONSULTATION**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ రైతు సంఘాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా నూతన విత్తన చట్టాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. సుసంపన్నమైన, ఆత్మనిర్భర్ కింద రైతు కుటుంబాలను సాకారం చేసే ప్రభుత్వ ప్రయత్నాలలో భాగంగా ఈ ప్రతిపాదిత చట్టం రూపొందుతోందని వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. రైతుల క్షేత్రస్థాయి అనుభవాలు, సలహాలు, నేరుగా ఈ ముసాయిదా విత్తన చట్టంలో పొందుపరచడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని పేర్కొంది. నకిలీ, కల్తీ లేదా నాణ్యత లేని విత్తనాల విక్రయాలకు పాల్పడే కంపెనీలు, వ్యాపారులపై భారీ జరిమానాలు, కారాగార శిక్షతో సహా కఠినమైన చర్యలు తీసుకునే విధంగా ఈ కొత్త ప్రతిపాదిత విత్తన చట్టం ఉంటుందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

-----------------------------

**CABINET- RAILWAY**

20 వేల 800 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో కూడిన ఎనిమిది రైల్వే మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులను కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. కీలక మార్గాల్లో లైన్ సామర్థ్యాన్ని పెంచడానికి, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రద్దీని తగ్గించడానికి ఈ ప్రాజెక్టు దోహదపడతాయి.

మంత్రివర్గ సమావేశం అనంతరం సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... 10 వేల 783 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో కూడిన మూడు ప్రాజెక్టులు పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని 14 జిల్లాలను అనుసంధానం చేస్తాయని, దీని ద్వారా రైల్వే నెట్‌వర్క్ కు దాదాపు 656 కిలోమీటర్లు అదనంగా చేకూరుతుందని తెలిపారు.

**S/B ASHWIN VAISHNAV**

**NSD**

-----------------------------

**GUETRRESS-BRICS**

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ ఆదివారం న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రపంచంలో మారుతున్న బహుళ ధ్రువ వాస్తవాలను ప్రతిబింబించడంలో బ్రిక్స్ పాత్రకు ఆయన మద్దతు ఇస్తారని గుటెర్రెస్ ప్రతినిధి స్టెఫాన్ దుజారిక్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన "నిలకడైన వృద్ధి, ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం" అనే ఇతివృత్తంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జి జిన్ పింగ్ తో సహా ఇతర నాయకులతో గుటెర్రెస్ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నట్లు దుజారిక్ తెలిపారు.

**NSD**

-----------------------------

**GOA-GADKARI**

మెరుగైన మౌలిక సదుపాయాలు, అనుసంధానత - పెట్టుబడులను ఆకర్షిస్తాయని, ఉద్యోగాలను సృష్టిస్తాయని, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తాయని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. గోవాలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... మౌలిక సదుపాయాలు బాగున్న చోట మూలధన పెట్టుబడులు వస్తాయని, మూలధన పెట్టుబడులు ఉన్న చోట ఉపాధి సృష్టించబడుతుందని చెప్పారు. గోవాలో అనేక హైవే, వంతెన, ఫ్లైఓవర్, పోర్ట్ కనెక్టివిటీ ప్రాజెక్ట్ లు పురోగతిలో ఉన్నాయని ఆయన తెలిపారు.

**NSD**

-----------------------------

**MORN. GOYAL-BRICS WOMEN**

అంతర్జాతీయ వాణిజ్యంలో మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళల నేతృత్వంలోని సంస్థలకు అవకాశాలను విస్తరించడానికి కలిసి పనిచేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన బ్రిక్స్ డబ్ల్యూబీఏ ఉమెన్-లెడ్ డెవలప్‌మెంట్ సదస్సునుద్దేశించి ప్రసంగించిన ఆయన.. వ్యాపార నిబంధనలతో పాటు రుణాలు, మార్కెట్లను సులభంగా పొందే అవకాశం కల్పించాల్సిన అవసరాన్ని ఎంతైన ఉందని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనను, దేశాభివృద్ధికి వారి క్రియాశీల భాగస్వామ్యాన్ని నిర్ధారించే లక్ష్యంతో లఖ్‌పతి దీదీ కింద తొమ్మిది మిలియన్లకు పైగా స్వయం సహాయక సంఘాలలో సుమారు 10 కోట్ల మంది గ్రామీణ మహిళలు సభ్యులుగా ఉన్నారని గోయల్ తెలిపారు.

**S/B - PIYUSH GOYAL**

**NSD**

----------------------------

**WHO-NADDA**

WHO డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ గెబ్రెయేసస్ డిల్లీలో జరిగిన ఆగ్నేయాసియా ప్రాంతీయ కమిటీ 79వ సమావేశాల సందర్భంగా కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను కలుసుకున్నారు. ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్యం, సంక్రమణ వ్యాధులపై పోరులో భారత్ సాధించిన ఆరోగ్య పురోగతికి డాక్టర్ టెడ్రోస్ నడ్డాను అభినందించారు. గర్భధారణ నుంచి కౌమారదశ వరకు తల్లులు, పిల్లలకు అండగా నిలుస్తూ, ప్రజల చెంతకే ఆరోగ్య సంరక్షణను చేరవేస్తున్న ఆశా కార్యకర్తలు భారత్‌లో ఒక శక్తివంతమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. విస్తరించిన వ్యాధి నిరోధక టీకాలు, సంస్థాగత కాన్పులు 78 శాతం నుంచి 93 శాతానికి పెరగడం వల్ల మాతా శిశు మరణాలు తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతున్నాయని డాక్టర్ టెడ్రోస్ తెలిపారు.

**NSD**

----------------------------

**BIRLA - HAMID**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈరోజు పరమ్ వీర్ చక్ర గ్రహీత, కంపెనీ క్వార్టర్‌మాస్టర్ హవాల్దార్ అబ్దుల్ హమీద్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. 1965 నాటి భారత్-పాకిస్థాన్ యుద్ధంలో అబ్దుల్ హమీద్ సాటిలేని ధైర్యసాహసాలను, అసాధారణమైన పోరాట పటిమను ప్రదర్శించి దేశం కోసం ప్రాణత్యాగం చేశారని బిర్లా కొనియాడారు.

**NSD**

-----------------------------

**WORLD SUICIDE PREVENTION DAY**

ఈరోజు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు . మానసిక ఒత్తిడి, ఆందోళనలతో సతమతమయ్యే వారిలో అవగాహన కల్పించి, ఆత్మహత్యలను నివారించవచ్చనే భరోసా కలిగించేందుకు 2003 నుంచి ఐఏఎస్‌పీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా ఈ దినోత్సవాన్ని చేపడుతున్నాయి. ఈ ఏడాది "ఆత్మహత్యలపై దృక్పథాన్ని మార్చడం" అనే ఇతివృత్తంతో, మానసిక సమస్యలపై బహిరంగంగా మాట్లాడాలని పిలుపునిస్తున్నారు.

**NSD**

-----------------------------

**IMD- EVE**

ఒడిశాలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న రెండు మూడు రోజుల్లో అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, మాహే, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఆదివారం వరకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు

కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అండమాన్ నికోబార్ దీవులు, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని తెలిపింది.

**NSD**

**----------------------------**

**NEPAL FLOOD**

ఆకస్మిక వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు భారత్ మానవతా సహాయాన్ని ముమ్మరం చేసింది. గాలింపు, రక్షణ, ఫోరెన్సిక్ ఆపరేషన్‌లకు మద్దతుగా 130 టన్నులకు పైగా సహాయక సామగ్రిని అందించడంతో పాటు 54 మంది నిపుణులైన సిబ్బందిని నియమించింది. ఆగస్టు 26న ప్రారంభించిన సహాయ ప్రయత్నాలలో భాగంగా, 35 టన్నుల సహాయక సామగ్రితో కూడిన ఎనిమిదో భారతీయ వైమానిక దళ విమానం కాఠ్మాండూలో దిగిందని నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది.

**NSD**

**----------------------------**

**BISHAL DP-I 10-09-2026**

**RAJNATH JAPAN AIRCRAFT**

Defence Minister Rajanath Singh has described the maiden visit of Japan Air Self-Defense Force fighter aircraft to India as a significant milestone in the India-Japan defence partnership. In a social media post, Mr Singh said that it reflects both nation's growing trust and shared commitment to peace and stability in the Indo-Pacific. Mr. Singh noted that the development follows highly productive discussions held with his Japanese counterpart Shinjiro Koizumi in New Delhi last month. The Defence Minister said mutual exchanges of visits such as Exercise Veer Guardian further strengthens this synergy.

**AKSHIT/1107**

**SHIVRAJ- SEED ACT CONSULTATION**

The Government is preparing to introduce a new and stringent Seed Act aimed at protecting the country’s farmers from the losses caused by fake and substandard seeds. Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan will hold a high-level consultation with senior leaders of major farmer organisations from across the country in New Delhi, tomorrow, in this regard. The Ministry of Agriculture and Farmers Welfare said that the proposed legislation is part of the government’s efforts to realise Prime Minister Narendra Modi’s vision of a prosperous and self-reliant farming community. It added that the consultation is aimed at incorporating farmers’ ground-level experiences, suggestions and concerns directly into the draft seed legislation. The Ministry further said that the proposed new Seed Act is expected to provide for stringent legal action against companies and traders involved in the sale of fake, adulterated or substandard seeds, including heavy penalties and imprisonment. The government intends to build a robust and effective regulatory framework to curb the activities of seed mafias and protect farmers from fraudulent and poor-quality seeds.

**MORN. GOYAL-BRICS WOMEN**

Union Minister of Commerce and Industry Piyush Goyal has called on BRICS countries to work together to expand opportunities for women entrepreneurs and women-led enterprises in international trade. Addressing the BRICS WBA Women-Led Development Conference in New Delhi yesterday, Mr Goyal stressed the need for easier access to credit and markets, along with predictable business rules.

The Commerce Minister said India is focused on empowering women through financial inclusion, education, skills and improved quality of life, with the aim of making them drivers of the country's growth. He noted that nearly 300 million women in India have bank accounts, while collateral-free loans are provided to women seeking to start their own work, including those without a credit history.

Mr Goyal also said around 100 million rural women are members of over nine million self-help groups under the 'Lakhpati Didis' initiative, aimed at ensuring women's economic independence and greater contribution to India's growth.

**BYTE- PIYUSH GOYAL**

**CABINET- RAILWAY**

The government has cleared eight railway multitracking projects involving an investment of over 20 thousand 800 crore rupees. The projects are aimed at increasing line capacity, improving operational efficiency and easing congestion on key routes.

Briefing the media after the Cabinet meeting yesterday, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, three projects, costing over 10 thousand 783 crore rupees, will cover 14 districts across West Bengal, Jharkhand, Odisha, Madhya Pradesh and Chhattisgarh, adding about 656 kilometres to the existing railway network. These include the Kharagpur-Jharsuguda fourth line, Katni-Pendra Road fourth line and Bilaspur-Pendra Road third line. They are planned for completion by 2029-30.

The other five projects, at the cost of nearly 10 thousand 21 crore rupees, will cover 17 districts in Tamil Nadu, Andhra Pradesh, Karnataka and Telangana, adding about 540 kilometres to the network. These include the Arakkonam-Renigunta third and fourth lines, Whitefield-Bangarapet third and fourth lines, and doubling of the Hosur-Omalur line. The projects will enhance connectivity to around two thousand one hundred villages with a population of about 52 lakh.

**TRIPTI MP-II 10.09.2026**

**GUETRRESS-BRICS**

UN Secretary-General Antonio Guterres will address the BRICS summit in New Delhi on Sunday. His spokesperson Stephane Dujarric yesterday said that he is expected to back BRICS' role in reflecting the world's changing multipolar realities in his address. He said, Guterres is expected to note that today's economic, demographic and geopolitical realities are different from those of 1945, and that BRICS countries represent this changing reality.

In his speech, Guterres is expected to underline that multipolarity can help bring balance to global systems and institutions. He is also expected to call for reforms in multilateral institutions, including the Bretton Woods system and the UN Security Council, to reflect today's realities.

The summit, chaired by Prime Minister Narendra Modi, is being held under the theme, "Building for Resilience, Innovation, Cooperation and

Sustainability."

Dujarric said Guterres is expected to hold bilateral meetings with Prime Minister Modi and other leaders, including Russian President Vladimir Putin and Chinese President Xi Jinping.

This will be Guterres' fifth visit to India and his second this year, following his participation in the India-AI summit in February.

**IANS/ 0804**

**TRIPTI MP-II 10.09.2026**

**WORLD SUICIDE PREVENTION DAY**

Today is World Suicide Prevention Day. The day is observed worldwide to raise awareness about suicide prevention and the importance of mental health. The occasion reminds us that people facing emotional distress or difficult circumstances need timely support, understanding and appropriate care. Experts emphasise that listening to someone with patience and without judgement can encourage them to seek help and support.

On this Day, people are encouraged to remain attentive to the emotional well-being of those around them and, when required, guide them towards family members, trusted persons or mental health professionals.

**MANOJ/NET/0728**

**TRIPTI MP-I 10.09.2026**

**WHO-NADDA**

Director-General of the World Health Organization (WHO), Dr Tedros Adhanom Ghebreyesus met Union Health Minister Jagat Prakash Nadda on the sidelines of the 79th Session of the WHO Regional Committee for South-East Asia in Dili, Timor-Leste. Dr Tedros congratulated Mr Nadda on India's significant health gains, particularly in maternal and child health and the fight against non-communicable diseases.

In a social media post, the WHO Director-General said that through one lakh sixty thousand Ayushman Arogya Mandirs, India is bringing screening for hypertension, diabetes and common cancers closer to communities, with referral pathways for further care. He said India's ASHA workers are another powerful example of healthcare reaching people where they are, supporting mothers and children from conception through adolescence.

Dr Tedros said, expanded immunisation and the increase in institutional deliveries from 78 percent to 93 percent are contributing to

sustained declines in maternal and child mortality.

They also discussed India's efforts to end tuberculosis, strengthen regulation of medical products and support the WHO, including in the areas of traditional medicine and ongoing negotiations on the Pathogen Access and Benefit Sharing system under the WHO Pandemic Agreement.

**<><>NITIKA/0751**

**TRIPTI MP-I 10.09.2026**

**BIRLA - HAMID**

Lok Sabha Speaker Om Birla today paid tribute to Param Vir Chakra awardee Company Quartermaster Havildar Abdul Hamid on his martyrdom day. In a social media post, Mr Birla said that Abdul Hamid displayed indomitable courage and exceptional combat skills during the 1965 India-Pakistan War and made the supreme sacrifice for the nation.

Mr Birla said that with his courage and presence of mind, Abdul Hamid destroyed several enemy tanks and remained steadfast on the frontline despite adverse conditions. Mr Birla said that by making the supreme sacrifice on the battlefield, Company Quartermaster Havildar Abdul Hamid further enriched the glorious tradition of the Indian Army. The Lok Sabha Speaker said the nation will always remember his valour and sacrifice.

**<><>NITIKA/0729**

**TRIPTI MP-I 10.09.2026**

**IMD- WEATHER**

India Meteorological Department (IMD) has issued a red colour warning for heavy to very heavy rainfall, with isolated extremely heavy rainfall, over Odisha for today. The Weather Agency has forecast heavy rainfall over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura, Gangetic West Bengal, Bihar, Jharkhand, Chhattisgarh, Kerala, Mahe and Uttarakhand during the next two days. The Met Department has forecast thunderstorms accompanied by lightning and gusty winds over Tamil Nadu, Puducherry, Karaikal, Andhra Pradesh, Telangana, Sub-Himalayan West Bengal and Sikkim till the 15th of this month. Similar conditions are likely to prevail over the Andaman and Nicobar Islands, Arunachal Pradesh, East Uttar Pradesh and Madhya Pradesh till tomorrow. Hot and humid weather over Coastal Andhra Pradesh is likely today.

**<><>NITIKA/0729**

**TRIPTI MP-II 10.09.2026**

**NEPAL FLOOD**

India has intensified its humanitarian assistance to Nepal in the wake of devastating flash floods, delivering over 130 tons of relief material and deploying 54 expert personnel to support search, rescue, and forensic operations. The Indian Embassy in Nepal said yesterday that an eighth Indian Air Force aircraft carrying 35 tonnes of relief and rescue supplies landed in Kathmandu, marking the latest shipment in a continuous aid effort launched on August 26, 2026. India has also dispatched specialised technical gear, including mud rescue suits, gas detectors, breathing apparatus, inflatable walkways, portable generators, lighting towers, and dewatering pumps. India has provided DNA kits, reagents, and equipment for DNA profiling to aid in victim identification.

**MANOJ/ANI/0652**

**BAIG::SUSHMA NP-I 09.09.2026**

**GOA-GADKARI**

Union Minister for Road Transport and Highways Nitin Gadkari today inaugurated the six-lane Porvorim Elevated Corridor in Goa, stating that improved infrastructure and connectivity will attract investment, create jobs, and boost economic growth.

The Union Minister said, where infrastructure is good, there is capital investment, and where there is capital investment, employment is created. He said several highway, bridge, flyover and port connectivity projects are underway or nearing completion in Goa. He highlighted progress on NH-66, NH-748 and airport connectivity, along with proposals to improve links between North and South Goa.

The 5.15-kilometre Porvorim corridor, built at a cost of around 641 crore rupees, is expected to carry 75,000 to 80,000 vehicles a day and take around 60 percent of traffic off the existing road.

Earlier, Mr.Gadkari inspected the Zuari Bridge and laid the foundation

**Nikhil Upadhyay/Panaji - Goa/MAIL/2252 HRS**